ఇది కద నిజం
సామాన్యుని సమస్యలపై నిత్యం పోరాడే ఆయుధంగా.. జాతీయ తెలుగు దిన పత్రిక
మీ ప్రాంతంలో జరుగుతన్న అవినీతిని బయటపెట్టాలని ఉందా..
నిజాన్ని నిర్భయంగా చెప్పాలని ఉందా..
సంచలన కథనాలకు కేరాఫ్‌గా నిలిచిన ఇది కద నిజం
విలేఖరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా దూసుకెళ్తున్న
ఇది కద నిజం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
తెలంగాణ రాష్ట్రంలోని జిల్లాలు, నియోజకవర్గాల
వారిగా విలేఖరులు కావలెను..
6300490170-9848983329
Www.edikadanijam.com
Edikadanijam@gmail.com
No Monthly Targets
* terms and conditions apply

Registered No : APTEL/25/A0818

# ఇది కద నిజం

సామాన్యుని సమస్యలపై నిత్యం పోరాడే ఆయుధంగా.. జాతీయ తెలుగు దిన పత్రిక

ఇది కద నిజం
సామాన్యుని సమస్యలపై నిత్యం పోరాడే ఆయుధంగా.. జాతీయ తెలుగు దిన పత్రిక
మీ ప్రాంతంలో జరుగుతన్న అవినీతిని బయటపెట్టాలని ఉందా..
నిజాన్ని నిర్భయంగా చెప్పాలని ఉందా..
సంచలన కథనాలకు కేరాఫ్‌గా నిలిచిన ఇది కద నిజం
విలేఖరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా దూసుకెళ్తున్న
ఇది కద నిజం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
తెలంగాణ రాష్ట్రంలోని జిల్లాలు, నియోజకవర్గాల
వారిగా విలేఖరులు కావలెను..
6300490170-9848983329
Www.edikadanijam.com
Edikadanijam@gmail.com
No Monthly Targets
* terms and conditions apply

బుధవారం 17- 12- 2025 | పేజీలు : 4 | వెల : 2/- | సంపుటి :1 | సంచిక :196 | www.edikadanijam.com | ఎడిటర్ : బాలరాజ్ గౌడ్

## విజయ్ ర్యాలీకి 84 కండీషన్లతో అనుమతి..

### ఎట్టకేలకు కరూర్ తొక్కిసలాట తర్వాత తొలి బహిరంగ సభ



తమిళనాడులోని కరూర్‌లో తమిళగ వెట్రి కళగం అధినేత దళపతి విజయ్ నిర్వహించిన ర్యాలీలో తొక్కిసలాట చోటు చేసుకుని.. ఏకంగా 41 మంది దుర్మరణం చెందిన తర్వాత.. మరోసారి ఆయన భారీ బహిరంగ సభకు సిద్ధమయ్యారు. ఈనెల 18వ తేదీన ఈరోడ్ జిల్లాలో టీవీకే బహిరంగ సభకు.. ఎట్టకేలకు తమిళనాడు పోలీసులు అనుమతి ఇచ్చారు. అయితే ఈ అనుమతిని 84 కండీషన్లతో మంజూరు చేశారు. షరతులతోపాటు రూ. 50,000 సెక్యూరిటీ బాండ్ సమర్పించాలని ఆదేశించారు. ఈరోడ్ పోలీసులు లా అండ్ ఆర్డర్ నిర్వహణ, జనాల సమూహాన్ని నియంత్రించడం, బహిరంగ సభ నిర్వహణ కోసం ఈ షరతులను విధించారు.

విజయమంగళం వద్ద హిందూ మత, ధార్మిక దేవాదాయ శాఖ (హెచ్ఆర్ అండ్ సీఈ కరూర్) నియంత్రణలో ఉన్న 16 ఎకరాల ప్రైవేట్ ఆలయ భూమిలో ఈనెల 18వ తేదీన ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ఈ సమావేశాన్ని నిర్వహించడానికి టీవీకే పార్టీ తమిళనాడు పోలీసుల అనుమతి కోరింది. కరూర్ తొక్కిసలాట నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఈ 84 షరతులు విధించినట్లు పోలీసులు తెలిపారు. ఈరోడ్ ర్యాలీకి అనుమతిలో భాగంగా.. సభ నిర్వాహకులు రూ. 50 వేల సెక్యూరిటీ డిపాజిట్ చెల్లించాలని పేర్కొన్నారు. బహిరంగ సభ పూర్తి అయిన తర్వాత వేదికను పూర్తిగా శుభ్రం చేసి.. అంతకుముందు ఎలా ఉందో ఆ స్థితిలో అప్పగించాలని కూడా షరతు విధించారు.

## మీరు ఓటు వేయలే.. నేను ఓడిపోయాను.. మహిళా ఓటరుపై అభ్యర్థి దాడి..



## నాలుగు బస్సులకు అంటుకున్న మంటలు.. పలువురు దుర్మరణం!



## ఆస్ట్రేలియా బాండి బీచ్ ఉగ్రవాది సాజిద్ అక్రమ్ హైదరాబాద్ వాడే!




ఇది కద నిజం: ఆస్ట్రేలియాలోని సిడ్నీ బాండి బీచ్‌లో డిసెంబర్ 14న జరిగిన ఉగ్రదాడిలో 15 మంది మరణించగా, 40 మందికి పైగా గాయపడ్డారు. యూదుల హనుక్కా వేడుకలను లక్ష్యంగా చేసుకుని తండ్రీకొడుకులు సాజిద్ అక్రమ్ (50), నవీద్ అక్రమ్ (24) కాల్పులు జరిపారు. సాజిద్ ఘటనా స్థలంలోనే పోలీసుల కాల్పుల్లో మరణించగా, నవీద్ గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు.

సాజిద్ అక్రమ్ హైదరాబాద్‌కు చెందినవాడు కావడం ఇప్పుడు సంచలనంగా మారింది. 1998లో స్టూడెంట్ వీసాపై ఆస్ట్రేలియాకు వెళ్లి అక్కడే స్థిరపడ్డాడు. ఆ తర్వాత యూరోపియన్ సంతతికి చెందిన మహిళను వివాహం చేసుకున్నాడు. నవీద్ ఆస్ట్రేలియాలోనే జన్మించిన పౌరుడు.

## కాంగ్రెస్ గూండాల అరాచకాలను ఉపేక్షించం

# దాడికి ప్రతిదాడి తప్పదు

- పోలీసుల తీరుపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ తీవ్ర ఆగ్రహం
- యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులకు పరామర్శ..
- వైద్య ఖర్చులు పార్టీనే భరిస్తుందని భరోసా



ఇది కద నిజం: ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని సోమార్‌పేట్ గ్రామంలో కాంగ్రెస్ నాయకుల దాడిలో తీవ్రంగా గాయపడి, సికింద్రాబాద్ యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బీఆర్ఎస్ నాయకులు బిట్ల బాలరాజు, ఆయన భార్య గంజి భారతిలను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పరామర్శించారు. ఎల్లారెడ్డి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్‌తో కలిసి ఆసుపత్రికి వెళ్లిన కేటీఆర్, బాధితుల ఆరోగ్య పరిస్థితిని డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం, పోలీసుల తీరుపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు.

**బాధితురాలి పరిస్థితి విషమం**

కాంగ్రెస్ గూండాల దాడిలో గాయపడ్డ గంజి భారతి గారి పరిస్థితి అత్యంత విషమంగా ఉందని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు

4 లో

# బీజేపీలో లీకుల కలకలం

### • తప్పుడు ప్రచారంపై కిషన్ రెడ్డి ఫైర్




రాజకీయాల్లో బీజేపీ అంటే క్రమశిక్షణకు మారు పేరు అనే అభిప్రాయం ఉంది. అధిష్టానం తీసుకోబోయే నిర్ణయాలు, వెలువరించే సమాచారం అధికారికంగా వచ్చే వరకు బయటకు పొక్కదనే టాక్ ఉంది. కానీ ఇటీవల తెలంగాణ బీజేపీలో – లీకు వీరుల వ్యవహారం హాట్ టాపిక్?గా మారింది. ఇటీవల తెలంగాణ బీజేపీ ఎంపీలతో ప్రధాని నరేంద్ర మోడీ అంతర్గత మీటింగ్ వివరాలు బయట మీడియాకు పొక్కడం సంచలనంగా మారింది. ప్రధాని స్థాయి వ్యక్తి చెప్పిన మాటలు బయటకు లీకు కావడం ఇప్పుడు కాషాయ పార్టీలో కలకలం రేపుతోంది. ఈ క్రమంలో తాజాగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. లోపల మోడీ చెప్పింది ఒకటి అయితే బయట ప్రచారం జరిగింది మరొకటని కిషన్ రెడ్డి అన్నారు

**లీకు వీరులెవరో తెలిస్తే చర్యలు తప్పవు:**

గత గురువారం తెలంగాణ ఎంపీలతో ప్రధాని మోడీ బ్రేక్ ఫాస్ట్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సోషల్ మీడియాలో యాక్టివిటీ పెంచాలని సూచించారని కిషన్ రెడ్డి చెప్పారు. ప్రధాని మోడీ సమావేశ వివరాలను లీక్ చేయడం కచ్చితంగా తప్పేనన్న కిషన్ రెడ్డి.. తెలంగాణ ఎంపీలకు ప్రధాని క్లాస్ తీసుకున్నారని తప్పుడు ప్రచారం చేశారని చెప్పారు. ప్రధాని మీటింగ్ వివరాలు బయటకు లీక్ చేసిన లీక్ వీరులు ఎవరో తెలిస్తే ఖచ్చితంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తెలంగాణలో పార్టీ బలపడేందుకు ప్రధానమంత్రి సలహాలు ఇచ్చారని స్పష్టం చేశారు.

**లీకుల లీడర్ ఎవరు?:** అయితే ఇటీవల తెలంగాణ ఎంపీలతో ప్రధాని మోడీ భేటీ బీజేపీ పార్టీలో సంచలనంగా మారింది. రాష్ట్ర బీజేపీ అనుసరిస్తున్న శైలి పట్ల ప్రధాని తీవ్ర స్థాయిలో అసంతృప్తి వ్యక్తం చేశారని ప్రతిపక్ష పాత్ర పోషించడంలో బీజేపీ విఫలం అవుతోందని అసహనం వ్యక్తం చేసినట్లు మీడియాలో ప్రచారం జరిగింది.

## నందికొట్కూరులో డ్రగ్స్ తయారీ ముఠా గుట్టు రట్టు!



ఆంధ్రప్రదేశ్ లోని నంద్యాల జిల్లా నందికొట్కూరులో డ్రగ్స్ ముఠా పట్టుబడడంతో ఒక్కసారిగా కలకలం రేగింది. నందికొట్కూరులోని ఓ భవనం డ్రగ్స్ తయారు చేస్తున్న విషయాన్ని తెలంగాణ నార్కోటిక్ విభాగం అధికారులు పసిగట్టారు. మంగళవారం ఆ భవనంలో ఆకస్మిక తనిఖీలను నిర్వహించారు. అక్కడ డ్రగ్స్ తయారీ జరుగుతున్నట్లు వెల్లడవ్వడంతో నందికొట్కూరువాసులు ఒక్కసారిగా అవాక్కయ్యారు.

## ప్రధాని మోడీకి రెండు విషయాలు నచ్చవు..


### ఉపాధి హామీ కొత్త బిల్లుపై వివాదం



ప్రస్తుతం ఉన్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం (MGNREGA) స్థానంలో కేంద్రం కొత్త బిల్లును తీసుకురావాలని యోచిస్తున్న సమయంలో, కేంద్ర ప్రభుత్వంపై ప్రతిపక్ష ఎంపీ రాహుల్ గాంధీ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఇది మహాత్మాగాంధీ ఆదర్శాలకు అవమానమని అన్నారు. గ్రామీణ కుటుంబాలకు ప్రతీ ఏడాది 100 రోజుల వేతన ఉపాధికి చట్టపరమైన హామీని అందించే పథకాన్ని రద్దు చేయాలని మోడీ సర్కార్ యోచిస్తోందని మండిపడ్డారు.

# 'హిల్ట్' లీక్ వెనుక అమాత్యుడు..?

## గుర్తించిన విజిలెన్స్ అధికారులు



- మంత్రి-అధికారి పాత్రపై అనుమానాలు
- జీవోకుముందే బయటపడ్డ పాలసీ
- సీఎం ఆదేశాలతో సుదీర్ఘ విచారణ
- మంత్రి ఆదేశాలే లీక్‌కు కారణమా?
- పాలసీపై కేబినెట్‌లో అసంతృప్తి
- ఫీజు అంశమే లీక్ వెనుక కారణమా?
- నిజం ఏది? నిందలు ఎవరిపై?

'హిల్ట్' పాలసీ లీక్ వెనుక ఓ మంత్రి, ఓ అధికారి ప్రమేయం ఉన్నట్టు విజిలెన్స్ అధికారులు నిర్ధారణకు వచ్చినట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది. బీఆర్ఎస్ లీడర్ల చేతుల్లోకి పాలసీ విషయాలు వెళ్లడంపై సీరియస్ అయిన సీఎం రేవంత్ రెడ్డి విచారణకు ఆదేశించారు. అందులో భాగంగా అధికారులు తమ రిపోర్టును నేరుగా సీఎంకు అందించినట్టు సమాచారం. దీంతో సదరు మంత్రి, ఆఫీసర్ పాలసీని ఎందుకు లీక్ చేశారనే విషయంపై సీఎం రేవంత్ రెడ్డి ఆరా తీస్తున్నట్టు తెలుస్తున్నది. పాలసీ అమలు ఇష్టం లేదా? లేకపోతే ఇంకేమైనా కారణాలు ఉన్నాయా? అనే కోణంలో సదరు మంత్రి సన్నిహితుల నుంచి సమాచారం సేకరిస్తున్నట్టు తెలిసింది

మిగతా 2 లో

## కోఠి మహిళా వర్సిటీ మెస్ ఇంఛార్జ్ వినోద్ సస్పెండ్



## గొంతులో అన్నం ముద్ద ఇరుక్కుని వ్యక్తి మృతి..



## టీజీ టెట్ -2026 పరీక్షల షెడ్యూల్ విడుదల..



Registered No : APTEL/25/A0818
ఇది కద నిజం
బుధవారం 17-12-2025

# మంగళ్‌హాట్‌లో నిషేధిత చైనీస్ మంజా స్వాధీనం ఇద్దరు నిందితుల అరెస్ట్




ఇది కద నిజం, హైదరాబాద్: హైదరాబాద్ మంగళ్‌హాట్ పోలీస్ స్టేషన్ పరిధిలో నిషేధిత మోనోఫిల్ గోల్డ్ సింథటిక్ నైలాన్ కోటెడ్ చైనీస్ మంజాను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. గోషామహల్ డివిజన్, సౌత్ వెస్ట్ జోన్ పరిధిలో నిర్వహించిన ప్రత్యేక దాడుల్లో ఇద్దరు నిందితులను రెడ్ హ్యాండెడ్‌గా అరెస్టు చేశారు. అరెస్టైన నిందితులు రణవీర్ సింగ్ (20), వివేక్ సింగ్ (26)గా పోలీసులు గుర్తించారు. వారి వద్ద నుంచి మొత్తం 2 కార్టూన్లు, 3 బ్యాగులు కలిపి 132 బాబిన్ల నిషేధిత చైనీస్ మంజాను స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసిన మంజా విలువ సుమారు రూ.1,32,000/-గా అంచనా వేసినట్లు తెలిపారు.

ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గోషామహల్ ఏసీపీ పర్యవేక్షణలో, మంగళ్‌హాట్ ఇన్‌స్పెక్టర్ శ్రీ ఎం. మహేష్ ఆధ్వర్యంలో ఈ దాడులు నిర్వహించినట్లు పోలీసులు వెల్లడించారు. నిషేధిత చైనీస్ మంజా విక్రయాలు, రవాణాపై కఠిన చర్యలు కొనసాగుతాయని హెచ్చరించారు. ప్రజల భద్రతకు హానికరమైన ఇలాంటి కార్యకలాపాలను అరికట్టేందుకు పోలీసులు నిరంతరం తనిఖీలు చేపడతామని తెలిపారు.

# బీజేపీలో లీకుల కలకలం తప్పుడు ప్రచారంపై కిషన్ రెడ్డి ఫైర్

మొదటి పేజీ తరువాయి

ఇక సామాజిక మాధ్యమాల్లో ఒవైసీ పార్టీ కంటే వెనకబడిపోయిందని పెదవి విరిచినట్లు కథనాలు వెలువడ్డాయి. రాష్ట్రంలో పార్టీ బలపడటానికి మంచి అవకాశం ఉన్నా దాన్ని ఉపోయగించుకోవడంలో విఫలం అవుతున్నామని అసంతృప్తి వ్యక్తం చేసినట్లు టాక్ వినిపించింది. ఇకపై సమిష్టిగా జనంలోకి వెళ్లి కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరిస్తూ పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని దిశానిర్దేశం చేసినట్లు ప్రచారం జరిగింది. అయితే నిత్యం తాము టార్గెట్ చేసే ఒవైసీ కంటే బీజేపీ వెనుకబడిందని స్వయంగా ప్రధాని చెప్పడం ఈ వివరాలు బయటకు పొక్కడం తెలంగాణ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. ఈ నేపథ్యంలో ఈ వివరాలు బయటకు చెప్పిన ఆ లీడర్ ఎవరో అనే చర్చ కమలం పార్టీలో జరుగుతోంది.

ప్రధాని చెప్పినా వింటారా వినరా?:

తెలంగాణ బీజేపీని గత కొంత కాలంగా అంతర్గత విభేదాలు పట్టి పీడిస్తున్నాయనే చర్చ ఉంది. అగ్ర నేతల మధ్య సమన్వయం లోపించిందని దీంతో పార్టీ కార్యక్రమాలు, కార్యాచరణ విషయంలో ఏకాభిప్రాయం కుదరడం లేదనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. అసెంబ్లీ ఎన్నికలు, ఎంపీ ఎన్నికల్లో మంచి ఫలితాలు సాధించిన బీజేపీ.. ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ సత్తా చాటింది. ఇంత మంచి సానుకూల వాతావరణం ఉన్నా ప్రభుత్వంపై పోరాటం విషయంలో సరైన ప్రతిపక్ష పాత్ర పోషించడం లేదనే విమర్శలను ఆ పార్టీ మూటగట్టుకుంటోంది. ఇలాగే ఉపేక్షిస్తే పార్టీకి మరింద డ్యామేజ్ తప్పదనే నేరుగా ప్రధాని మోడీ రంగంలోకి దిగినా.. మోడీ మీటింగ్ వివరాలు బయటకు లీకు కావడం బీజేపీ పెద్దలను మరింత షాక్ కు గురి చేస్తోందని తెలుస్తోంది. ఈ నేపథ్యంలో ఇకపై ఇలాంటి లీకులపై కఠినంగా వ్యవహరించేందుకే పార్టీ అధిష్టానం కిషన్ రెడ్డితో ఈ వ్యాఖ్యలు చేయించిందా అనే చర్చ తెలంగాణ రాజకీయ వర్గాల్లో వ్యక్తం అవుతోంది.

# 'హిల్ట్' లీక్ వెనుక అమాత్యుడు..? గుర్తించిన విజిలెన్స్ అధికారులు

మొదటి పేజీ తరువాయి

జీవో విడుదల కాకుండానే..

ఏదైనా పాలసీలోని అంశాలను బయటకు తెలిపేందుకు ప్రభుత్వం జీవో విడుదల చేస్తుంది. కానీ, హిల్ట్ పాలసీకి సంబంధించి జీవో రిలీజ్ కాకముందే, అందులోని అంశాలు లీకయ్యాయి. నవంబరు 17న పాలసీని కేబినెట్ ఆమోదించింది. అనంతరం రెండు రోజుల తర్వాత పాలసీలోని అంశాలపై బీఆర్ఎస్ మీడియా సమావేశం నిర్వహించింది. ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకున్న సీఎం రేవంత్ రెడ్డి పాలసీ అంశాలు లీక్ చేసిన వ్యక్తులను గుర్తించాలని విజిలెన్స్ అధికారులను ఆదేశించారు. ఆ టీమ్ ఓ పది రోజుల పాటు సుదీర్ఘంగా విచారణ జరిపింది. పాలసీ తయారీలో భాగస్వామ్యం ఉన్న శాఖలు, అధికారులను ఒక్కొక్కరిని పిలిచి విచారించింది. కేబినెట్ సమావేశం తర్వాత పాలసీలోని అంశాలు బయటకు వెళ్లడంలో ఓ అధికారి ప్రమేయం ఉన్నట్లు విజిలెన్స్ టీమ్ నిర్ధారణకు వచ్చింది. ఆయన్ను పలుమార్లు ప్రశ్నించడంతో ఓ మంత్రి ఆదేశాల మేరకు పాలసీలోని అంశాలను లీకు చేశానని సమాధానమిచ్చినట్టు టాక్. ఇదే విషయాన్ని విజిలెన్స్ బృందం తమ రిపోర్టులో పేర్కొన్నట్టు తెలిసింది.

మంత్రికి ఏం ప్రయోజనం?: పాలసీలోని అంశాలను ఎందుకు లీక్ చేశారు? దాని వల్ల ఆ మంత్రికి ప్రయోజనం ఏంటి? పాలసీపై ఇష్టం లేకుంటే నేరుగా తనకే వివరించవచ్చు కదా? అనే కోణంలో సీఎం రేవంత్‌రెడ్డి సదరు మంత్రి సన్నిహితుల వద్ద ప్రస్తావించినట్టు తెలుస్తున్నది. ఇదిలాఉండగా హిల్ట్ పాలసీపై కొందరు మంత్రులు కేబినెట్ సమావేశంలో తమ అసంతృప్తిని వ్యక్తం చేసినట్టు ప్రచారం జరుగుతున్నది. ప్రభుత్వం నిర్ధారించిన ఫీజును కట్టేందుకు భూ యజమానులు ముందుకు రారని, ఫీజు తక్కువగా ఉంటే బాగుండేదని తమ అభిప్రాయాలను చెప్పినట్టు టాక్.

కప్పిపుచ్చుకునేందుకే మంత్రిపై నిందా?

నిజానికి పాలసీని అధికారి లీక్ చేసి, తప్పును కప్పిపుచ్చుకునేందుకు మంత్రి పేరును ప్రస్తావించారా? లేక నిజంగా మంత్రి ఆదేశాల మేరకే ఆ పనిచేశారా? అనే చర్చ జరుగుతున్నది. ఇండస్ట్రియల్ ఏరియాలో ఆ అధికారి పెద్ద ఎత్తున భూములు కొనుగోలు చేసినట్టు ప్రచారం జరుగుతున్నది. ఆ భూములను ఇతర అవసరాల కోసం ఉపయోగించుకునేందుకు ప్రభుత్వం నిర్ధారించిన ఫీజు ఎక్కువగా ఉందని భావించి, పాలసీలోని అంశాలను విపక్షాలకు లీక్ చేశారని ప్రచారం జరుగుతున్నది.

# రేవంత్ సర్కార్ సంచలన నిర్ణయం.. ఐడీపీఎల్ భూములపై విజిలెన్స్ విచారణకు ఆదేశం

మొదటి పేజీ తరువాయి

కాగా.. ఎమ్మెల్సీ కవిత, కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పరస్పర ఆరోపణల నేపథ్యంలో ఈ భూ కబ్జా వ్యవహారం వెలుగులోకి వచ్చింది. హైదరాబాద్‌లోని ఐడీపీఎల్ పరిశ్రమకు చెందిన విలువైన భూములను నిబంధనలకు విరుద్ధంగా క్రమబద్ధీకరించి, వివిధ శాఖల అధికారులు అధికార దుర్వినియోగానికి పాల్పడినట్లుగా మేడ్చల్ కలెక్టర్ గుర్తించారు. ఈ విషయంలో అధికార దుర్వినియోగానికి పాల్పడిన అధికారులు కూడా ఇందులో చిక్కులు తప్పవని జోరుగా చర్చ కొనసాగుతోంది. ఇండస్ట్రియల్ జోన్ అని తెలిసి కూడా.. జీహెచ్‌ఎంసీ , విద్యుత్తు శాఖ, జలమండలి ప్రైవేటు నిర్మాణాలకు పర్మిషన్లు ఇచ్చినట్లుగా ప్రాథమిక విచారణలో వెల్లడైంది. ఈ మొత్తం వ్యవహారంపై మేడ్చల్ జిల్లా కలెక్టర్ మను చౌదరి స్పెషల్ ఫోకస్ పెట్టారు. అయితే, ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఆయన కుమారుడికి అడ్డగోలుగా అనుమతులు ఇచ్చిన వారిలో వివిధ డిపార్ట్‌మెంట్లకు చెందిన అధికారుల సంఖ్య 50కి పైగా ఉన్నట్లుగా సమాచారం. తాజాగా, ఐడీపీఎల్ భూములపై ప్రభుత్వం విజిలెన్స్ విచారణకు ఆదేశించడంతో మరిన్ని అక్రమాలు బయటకు రానున్నాయి.

# నాలుగు బస్సులకు అంటుకున్న మంటలు.. పలువురు దుర్మరణం!

ఉత్తరప్రదేశ్‌లోని మథురాలో యమునా ఎక్స్‌ప్రెస్‌వే (ఢిల్లీ-ఆగ్రా ఎక్స్‌ప్రెస్‌వే)పై ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. మంగళవారం తెల్లవారుజామున ఆగ్రా-నోయిడా లేన్‌లో 127 మైలురాయి వద్ద పొగమంచు కారణంగా మూడు కార్లతో పాటు ఏడు బస్సులు ఒకదాని వెనుక మరొకటి ఢీకొన్నాయి. స్పాట్‌లోనే మంటలు చెలరేగడంతో అన్ని వాహనాలు అగ్నికి ఆహుతయ్యాయి. అందులో ఒక రోడ్‌వేస్ బస్సు, మిగతా ఆరు స్లీపర్ బస్సులు ఉన్నాయి. స్థానికుల సమాచారం మేరకు స్పాట్‌కు చేరుకున్న పోలీసులు రెస్క్యూ ఆపరేషన్ చేపట్టారు. ఈ దురెటనలో ఇప్పటి వరకు నలుగురు మృతి చెందినట్లు మథురా (రూరల్) ఎస్పీ సురేష్‌చంద్ర రావత్ వెల్లడించారు. ప్రస్తుతానికి మంటలు అదుపులోకి వచ్చాయని, నాలుగు మృతదేహాలను వెలికితీశామని పేర్కొన్నారు. ఈ ప్రమాదంలో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది.

# మీరు ఓటు వేయలే.. నేను ఓడిపోయాను.. మహిళా ఓటరుపై అభ్యర్థి దాడి..

గెలుపు ఓటములను సహృదయంతో స్వీకరించాల్సిన కొంతమంది ప్రజా ప్రతినిధుల మని చెప్పుకునే వ్యక్తులు సహనం కోల్పోయి విచక్షణ రహితంగా ప్రవర్తిస్తున్నారు. ఎన్నికలు ముగిసినా దాని తాలూకు పగలు మాత్రం మానడం లేదు. నివురుగప్పిన నిప్పులా గ్రామాలు ఉన్నాయని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఓడిపోయినవారు గెలిచిన వారి పైన గెలవడానికి సహకరించిన వారి పైన దాడులకు తెగబడుతున్నారు. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలులో ఉండగానే ఘర్షణలకు దిగుతూ కేసుల పాలవుతున్నారు. ఆముదాలపల్లి గ్రామంలో గెలిచిన సర్పంచ్ కు మద్దతు తెలిపిన వ్యక్తుల ఇంటి పైకి వెళ్లి ఘర్షణకు దిగిన సంఘటన మరువక ముందే మరో సంఘటన మొలంగూర్ గ్రామ పంచాయతీ పరిధిలో చోటు చేసుకుంది.

గ్రామానికి చెందిన దాసరి పద్మ ,ప్రియాంకలు ఎనిమిదవ వార్డులో ఓటర్లు. అయితే ఎనిమిదవ వార్డులో వార్డు మెంబర్ గా పోటీ చేసిన ఖమరున్నిసా ఓడిపోయింది. దానికి కారణం మీ ఇంటి వారు ఓట్లు వేయకపోవడంతోనే నేను ఓడిపోయానని విచక్షణ కోల్పోయి ఓటర్ల ఇంటికి వెళ్లి దాడి చేసినట్లు బాధితులు తెలిపారు. దాడిలో మహిళకు స్వల్ప గాయాలయ్యాయి. ఇక స్థానికులు 108కు సమాచారం అందించడంతో సంఘటన స్థలానికి చేరుకున్న సిబ్బంది గాయపడిన మహిళను హుజురాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. కుటుంబ సభ్యులు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు సమాచారం

# కోఠి మహిళా వర్సిటీ మెస్ ఇంఛార్జ్ వినోద్ సస్పెండ్

కోఠి మహిళా యూనివర్సిటీ మెస్ ఇంఛార్జ్ వినోద్ సస్పెండ్‌ను ప్రిన్సిపాల్ సస్పెండ్ చేశారు. కాలేజీలో విద్యార్థినులను వేధిస్తున్నాడు అంటూ వినోద్ పై ఆరోపణలు వచ్చాయి. హాస్టల్ లో చదువుతున్న విద్యార్థినులే షీ టీమ్‌కు ఫోన్ చేసి వినోద్ వేధింపులకు గురి చేస్తున్నాడని ఫిర్యాదు చేశారు. అతడి ప్రవర్తన ఇబ్బందికరంగా ఉందని ఫిర్యాదులో పేర్కొన్నారు. యాజమాన్యం కూడా అతడికే మద్దతుగా ఉందని, ఫిర్యాదు చేసినా పట్టించుకోవడంలేదని తెలిపారు. తమనకు పర్సనల్ గా టార్గెట్ చేస్తారనే ఫిర్యాదు చేయలేకపోతున్నామని చెప్పారు.

తమపేర్లు బయటపెట్టవద్దని కోరారు. ప్రతి విద్యార్థిని ఇబ్బందిపెట్టేలా వినోద్ ప్రవర్తన ఉందని చెప్పారు. రంగలోకి దిగిన షీ టీమ్ ప్రిన్సిపాల్‌ను ఘటనపై ఆరా తీసింది. అయితే మొదట ప్రిన్సిపాల్ మీడియాతో మాట్లాడుతూ తమకు వినోద్ పై విద్యార్థినుల నుండి ఎలాంటి ఫిర్యాదు అందలేదని చెప్పారు. విద్యార్థినులను సంప్రదించినా వాళ్లు అతడి గురించి పాజిటివ్ గానే మాట్లాడుతున్నారని అన్నారు. ఇక తాజాగా వినోద్‌ను సస్పెండ్ చేస్తూ నిర్ణయం తీసుకున్నారు.

# గొంతులో అన్నం ముద్ద ఇరుక్కుని వ్యక్తి మృతి..

గొంతులో అన్నం ముద్ద ఇరుక్కుని వ్యక్తి మృతి చెందిన ఘటన షాబాద్ మండల కేంద్రంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే.. షాబాద్ గ్రామానికి చెందిన చిల్కమర్రి జంగయ్య సోమవారం రాత్రి ఇంట్లో అన్నం తింటూ ఉండగా స్వరం పడి మరణించాడని కుటుంబ సభ్యులు తెలిపారు. జంగయ్య ఆకస్మిక మరణంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. షాబాద్ సర్పంచ్ గుండాల అశోక్, ఉప సర్పంచ్ దండు రాహుల్, షాబాద్ మాజీ జడ్పీటీసీ జడల రాజేందర్ గౌడ్ కుటుంబ సభ్యులను పరామర్శించారు.

# టీజీ టెట్ -2026 పరీక్షల షెడ్యూల్ విడుదల..




తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టీజీ టెట్ -జనవరి 2026) కు సంబంధించి కీలక ప్రకటన వెలువడింది. ఈ పరీక్షలను 2026 జనవరి 3 నుంచి జనవరి 20 వరకు మొత్తం 9 రోజుల పాటు 15 సెషన్లలో నిర్వహించనున్నట్లు పాఠశాల విద్యాశాఖ వెల్లడించింది. పరీక్షలు ఆన్‌లైన్ విధానంలో నిర్వహించనున్నారు. ప్రతిరోజూ రెండు సెషన్లలో పరీక్షలు నిర్వహించనున్నారు. మొదటి సెషన్‌లో భాగంగా ఉదయం 9:00 గంటల నుంచి 11:30 గంటల వరకు ఎగ్జామ్ ఉంటుంది. రెండో సెషన్‌లో మధ్యాహ్నం 2:00 గంటల నుంచి 4:30 గంటల వరకు పరీక్ష నిర్వహించనున్నారు.

టీజీ టెట్-2026కు దరఖాస్తు చేసిన అభ్యర్థులందరూ పరీక్ష షెడ్యూల్‌ను అధికారిక వెబ్‌సైట్‌లో పరిశీలించాలని సూచించారు. పరీక్షల తేదీలు, సెషన్ల వివరాలతో కూడిన పూర్తి షెడ్యూల్‌ను https://schooledu.telangana.gov.in వెబ్‌సైట్‌లో పొందుపరిచినట్లు తెలిపారు. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్, టీజీ టెట్ చైర్మన్ తాజాగా ఒక అధికారిక పత్రికా ప్రకటన విడుదల చేశారు. అభ్యర్థులు ముందస్తుగా పరీక్షకు సిద్ధమవ్వాలని, హాల్ టికెట్, ఇతర సూచనలను గమనించాలని అధికారులు సూచించారు.

# ఐడీపీఎల్ భూముల ఆక్రమణలపై విచారణ జాగృతి విజయమే: కవిత



తెలంగాణ జాగృతి పోరాటాలతోనే ఐడీపీఎల్ సహా ప్రభుత్వ భూముల ఆక్రమణలపై విచారణకు ప్రభుత్వం ఆదేశించారని జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పేర్కొన్నారు. ఇది ముమ్మాటికీ తెలంగాణ జాగృతి విజయమేనని అన్నారు. జనంబాట కార్యక్రమంలో భాగంగా మేడ్చల్ జిల్లా జర్యటన సందదర్భగా ఐడీపీఎల్ సహా ప్రభుత్వ భూముల ఆక్రమణల విషయాన్ని ప్రజలు తన దృష్టికి తీసుకువచ్చారని తెలిపారు. ఆ విషయాలనే తాను మీడియా ముఖంగా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లానని తెలిపారు.

ప్రభుత్వం స్పందించి విజిలెన్స్, రెవెన్యూ అధికారులతో కలిపి విచారణకు ఆదేశించడాన్ని స్వాగతిస్తున్నామని చెప్పారు. ఈ విచారణలో నిజాలను నిగ్గు తేల్చాలన్నారు. తమ కుటుంబం పై రాజకీయ కారణాలతో ప్రత్యర్థులు చేసిన తప్పుడు ఆరోపణలు కూడా తేలిపోతాయని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత వివిధ విచారణల పేరుతో ప్రచారం చేసుకోవడం తప్ప చర్యలు తీసుకున్న దాఖలాలు లేవన్నారు. ప్రభుత్వ భూముల ఆక్రమణలపై విచారణ త్వరితగతిన పూర్తి చేసి ప్రభుత్వ భూములను అక్రమార్కుల చెర నుండి విడిపించాలని చెప్పారు. ఆ భూములన్నీ ప్రజలకే చెందాలని కవిత డిమాండ్ చేశారు.

# ఆస్ట్రేలియా బాండి బీచ్ ఉగ్రవాది సాజిద్ అక్రమ్ హైదరాబాద్ వాడే!



ఇది కద నిజం: ఆస్ట్రేలియాలోని సిడ్నీ బాండి బీచ్‌లో డిసెంబర్ 14న జరిగిన ఉగ్రదాడిలో 15 మంది మరణించగా, 40 మందికి పైగా గాయపడ్డారు. యూదుల హనుక్కా వేడుకలను లక్ష్యంగా చేసుకుని తండ్రీకొడుకులు సాజిద్ అక్రమ్ (50), నవీద్ అక్రమ్ (24) కాల్పులు జరిపారు. సాజిద్ ఘటనా స్థలంలోనే పోలీసుల కాల్పుల్లో మరణించగా, నవీద్ గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు.

సాజిద్ అక్రమ్ హైదరాబాద్‌కు చెందినవాడు కావడం ఇప్పుడు సంచలనంగా మారింది. 1998లో స్టూడెంట్ వీసాపై ఆస్ట్రేలియాకు వెళ్లి అక్కడే స్థిరపడ్డాడు. ఆ తర్వాత యూరోపియన్ సంతతికి చెందిన మహిళను వివాహం చేసుకున్నాడు. నవీద్ ఆస్ట్రేలియాలోనే జన్మించిన పౌరుడు. సాజిద్ వద్ద హైదరాబాద్ నుంచి జారీ చేసిన భారత పాస్‌పోర్ట్ ఉన్నట్టు ఆస్ట్రేలియా, ఫిలిప్పీన్స్ అధికారులు గుర్తించారు.

దాడికి ముందు నవంబర్‌లో తండ్రీకొడుకులు ఫిలిప్పీన్స్‌కు వెళ్లి వచ్చారు. అక్కడ ISIS-సంబంధిత ప్రాంతాల్లో శిక్షణ తీసుకున్నారనే అనుమానాలు ఉన్నాయి. వారి వాహనంలో ఇంప్రూవైజ్డ్ ఎక్స్‌ప్లోసివ్ డివైస్‌లు, హోమ్‌మేడ్ ISIS జెండాలు లభ్యమయ్యాయి. దాడి ISIS భావజాలం ప్రేరేపితమని ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ అల్బనీస్ ప్రకటించారు.

# విజయ్ ర్యాలీకి 84 కండీషన్లతో అనుమతి.. ఎట్టకేలకు కరూర్ తొక్కిసలాట తర్వాత తొలి బహిరంగ సభ

మొదటి పేజీ తరువాయి

మొదట్లో సభ నిర్వహణకు నో ఆబ్జెక్షన్ సర్టిఫికెట్ ఇచ్చేందుకు హెచ్‌ఆర్ అండ్ సీఈ శాఖ నిరాకరించింది. దీంతో టీవీకే పార్టీ ప్రతినిధులు ఆలయ అధికారులను కలిసి మాట్లాడటంతో అనుమతి ఇచ్చారు. ఈ నేపథ్యంలోనే ఈరోడ్ ఎస్పీ ఏ సుజాత, పోలీస్ సిబ్బందితో కలిసి వేదికను పరిశీలించి సమావేశానికి అనుమతి మంజూరు చేశారు.

డిసెంబర్ 18న జరిగే భారీ బహిరంగ సభ కోసం ముందస్తు పనులు జరుగుతున్నాయని టీవీకే చీఫ్ కోఆర్డినేటర్ కేఏ సెంగుట్టయ్యన్ వెల్లడించారు. పార్టీ కార్యకర్తలతో కలిసి ఆయన విజయమంగళం టోల్‌గేట్ సమీపంలోని ప్రాంతాన్ని పరిశీలించారు. కాగా.. తమిళనాడులో ర్యాలీలు నిర్వహించేందుకు అనుమతి లభించకపోవడంతో.. ఈనెల 6వ తేదీన పుదుచ్చేరిలో ర్యాలీ నిర్వహించిన విజయ్.. ఆ రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. సెప్టెంబర్ 27వ తేదీన కరూర్ జిల్లాలో విజయ్ నిర్వహించిన ర్యాలీలో జరిగిన తొక్కిసలాట జరిగి.. మొత్తం 41 మంది మరణించడం దేశవ్యాప్తంగా పెను సంచలనం సృష్టించింది. దీంతో టీవీకే పార్టీపై తీవ్ర విమర్శలు ఎదుర్కొంది. ఈ ఘటన తర్వాత తమిళనాడులో విజయ్ బహిరంగ సభలను నిలిపివేశారు.

# నందికొట్కూరులో డ్రగ్స్ తయారీ ముఠా గుట్టు రట్టు!

మొదటి పేజీ తరువాయి

అందులో ఓ ఎంబీఏ విద్యార్థి డ్రగ్స్ తయారు చేస్తున్నట్లు ఆరోపణలు రావడంతో మరింత ఆందోళనను వ్యక్తం చేస్తున్నారు.

పోలీసుల సమాచారం ప్రకారం నందికొట్కూలోని ఓ ప్రైవేటు కాలేజీ ఎదురుగా ఒక సెలూన్ ఉంది. దాని పై అంతస్తులో కర్నూలులోని ఓ ప్రైవేటు కాలేజీ విద్యార్థి కుటుంబం నివసిస్తోంది. ఈ క్రమంలో తెలంగాణ నార్కోటిక్స్ బృందం మంగళవారం అక్కడకు చేరుకుంది. అక్కడ డ్రగ్స్ తయారు చేస్తున్నట్లు గుర్తించింది. భారీ ఎత్తున డ్రగ్స్ తయారీకి వినియోగించే రసాయనాలను గుర్తించి వాటిని స్వాధీనం చేసుకుంది. తయారీ ముఠాలో విద్యార్థి మధు సూత్రధారిగా ఉన్నట్లు నార్కోటిక్ అధికారులు భావిస్తున్నారు. ముఠాలో స్థానికులతో పాటు బయటి వ్యక్తుల పాత్రపై కూడా అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. దీంతో అనుమానితుడిగా భావిస్తున్న విద్యార్థితో పాటు అతని తండ్రిని కూడా నార్కోటిక్ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. వారితో పాటు మరో ఇద్దరిని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు సమాచారం. విచారణలో భాగంగా కీలక ఆధారాలను నార్కోటిక్ అధికారులు సేకరించినట్లు తెలుస్తోంది.

అయితే డ్రగ్స్ తయారీ వెనుక అంతర్ రాష్ట్ర నెట్వర్క్ ఉన్నట్లు అధికారులు అనుమానిస్తున్నారు. విద్యార్థికి హైదరాబాద్ ముఠాతో సంబంధం ఉంటుందని అంచనా వేస్తున్నారు. ప్రతి నెల హైదరాబాద్ కు చెందిన ఐదుగురు నందికొట్కూరుకు రాకపోకలు సాగిస్తున్నట్లు నార్కోటిక్ అధికారులు గుర్తించారని పోలీసులు పేర్కొంటున్నారు. డ్రగ్స్ ను తయారు చేసి అనంతరం ఇంజక్షన్ రూపంలో వాటిని నెట్వర్క్ ద్వారా విక్రయిస్తారని అధికారులు చెబుతున్నారు. ముఠాకు ఏపీ, తెలంగాణ, మహారాష్ట్ర, కర్ణాటక గ్యాంగులతో సంబంధం ఉండొచ్చని.. ఆ కోణంలో కూడా అధికారులు దర్యాప్తు చేస్తున్నట్లు తెలుస్తోంది.

# ప్రధాని మోడీకి రెండు విషయాలు నచ్చవు.. ఉపాధి హామీ కొత్త బిల్లుపై వివాదం

మొదటి పేజీ తరువాయి

కేంద్రం కొత్తగా రోజ్‌గార్ మరియు అజీవిక మిషన్ (గ్రామీణ్) (VB-G RAM G) బిల్లు, 2025ను తీసుకురావడంపై ప్రతిపక్షాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి.

ప్రధాని మోడీకి రెండు విషయాలు నచ్చవని, మహాత్మాగాంధీ ఆలోచనలు, పేదల హక్కులు నచ్చవని ఎక్స్‌లో ఆరోపించారు. "%వీ+చీ=జు+ూా% అనేది మహాత్మా గాంధీ గ్రామ స్వరాజ్ దార్శనికతకు సజీవ స్వరూపం. ఇది లక్షలాది మంది గ్రామీణ భారతీయులకు జీవనాధారంగా ఉంది. కోవిడ్-19 మహమ్మారి సమయంలో కీలకమైన ఆర్థిక భద్రతా వలయంగా నిరూపించబడింది" అని అన్నారు. ఎన్డీయే ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని పద్ధతి ప్రకారం బలహీనపరిచేందుకు ప్రయత్నిస్తోందని ఆయన ఆరోపించారు. ఈ పథకం మోడీని అసౌకర్యానికి గురిచేస్తోందని అన్నారు. కేంద్రం తీసుకురాబోతున్న కొత్త బిల్లుకు వ్యతిరేకంగా ప్రతిపక్షాలు రోడ్ల నుంచి పార్లమెంట్ వరకు నిరసన తెలుపుతాయని ఆయన అన్నారు. కొత్త బిల్లు మహాత్మా గాంధీ ఆదర్శాలకు అవమానమని, నిరుద్యోగం ద్వారా భారత దేశ యువత భవిష్యత్తును నావనం చేసిన తర్వాత, మోడీ ప్రభుత్వం ఇప్పుడు గ్రామీన పేదల జీవనోపాధిని లక్ష్యంగా చేసుకున్నారని అన్నారు.

కేంద్రం MGNREGA స్థానంలో కొత్త 'వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవికా మిషన్ గ్రామీణ్' (VB-G RAM G)) బిల్లును తీసుకురావాలని యోచిస్తోంది. ప్రతిపాదిత పథకం 60:40 కేంద్ర-రాష్ట్ర నిధుల పంపిణీతో 125 రోజుల వేతన ఉపాధికి హామీ ఇస్తుంది, ఈ బిల్లు ఆమోదం పొందితే 2005 నాటి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేస్తుంది. ఉపాధి హామీ పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం 2005లో తీసుకువచ్చింది.

# 600 బిలియన్ డాలర్ల తొలి సంపన్నుడిగా ఎలన్ మస్క్ రికార్డు

ప్రపంచంలోనే అత్యంత సంపన్నుడైన ఎలన్ మస్క్ మరిన్ని కొత్త రికార్డులతో ఎవ్వరికీ అందనంత ఎత్తుకు వెళ్తున్నారు. తాజాగా ప్రపంచంలోనే 600 బిలియన్ డాలర్ల(మన కరెన్సీలో రూ. 54.54 లక్షల కోట్లు) సంపద ఉన్న మొదటివ్యక్తిగా నిలిచారు. మస్క్‌కు చెందిన స్పేస్‌ఎక్స్ స్టార్టప్ 800 బిలియన్ల డాలర్ల విలువతో ఐపీఓకు సిద్ధమవుతున్న నేపథ్యంలో ఆయన సంపద భారీగా పుంజుకుంది. ఈ ఏడాది అక్టోబర్‌లోనే మొదటిసారిగా 500 బిలియన్ డాలర్ల మార్కును అధిగమించిన మస్క్, వచ్చే ఏడాది ఐపీఓకు వస్తున్న స్పేస్‌ఎక్స్‌లో 42 శాతం వాటాను కలిగి ఉన్నట్టు రాయిటర్స్ పేర్కొంది. ఫోర్బ్స్ ప్రకారం, స్పేస్‌ఎక్స్ వాల్యుయేషన్ కారణంగా మస్క్ సంపద 168 బిలియన్ డాలర్లు పెరిగి 677 బిలియన్ డాలర్లకు చేరింది. ఎలక్ట్రిక్ వాహనాల తయారీ కంపెనీ టెస్లాలో మస్క్‌కు దాదాపు 12 శాతం వాటా ఉంది. ఈ ఏడాది ఇప్పటివరకు టెస్లా షేర్లు అమ్మకాలు తగ్గినప్పటికీ 13 శాతం పెరిగాయి. ఎలన్ మస్క్ సంపద 600 బిలియన్ డాలర్లు పెరగడ్మతో ప్రపంచంలో ఏ ధనవంతుడు సాధించని స్థాయిలో సంపదను సంపాదించారు. ఫోర్బ్స్ వివరాల ప్రకారం, ఎలన్ మస్క్ తర్వాత ప్రపంచ సంపన్నుల్లో ఒరాకిల్ ఫౌండర్ ల్యారీ ఎలిసన్ 400 బిలియన్ డాలర్ల మార్కును తాకారు. ఆ తర్వాత ఆయన సంపద క్షీణించింది. ప్రస్తుతం ఆయన సంప్ద 265 బిలియన్ డాలర్ల వద్ద ఉంది.

## పోలీసుల నైపుణ్యాలు, ఉత్సాహం పెంపొందించడంలో క్రీడలు కీలకం

**: సీపీ అవినాష్ మహంతి**



ఇది కద నిజం: పోలీస్ అధికారులలో వృత్తిపరమైన నైపుణ్యాలను పెంపొందించడంతో పాటు, వారిలో ఉత్సాహాన్ని నింపేందుకు క్రీడలు, డ్యూటీ మీట్‌లు ఎంతగానో దోహదపడతాయని సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మహంతి తెలిపారు. సైబరాబాద్ కమిషనరేట్ గ్రౌండ్‌లో మంగళవారం నుంచి ప్రారంభమైన పోలీస్ వార్షిక క్రీడలు, డ్యూటీ మీట్ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.

ఈ సందర్భంగా సీపీ అవినాష్ మహంతి మాట్లాడుతూ.. డ్యూటీ మీట్‌లో భాగంగా సాంకేతిక, చట్టపరమైన అంశాలను సమన్వయం చేస్తూ నిర్వహించే పరీక్షలు పోలీస్ అధికారుల పనితీరును మరింత మెరుగుపరుస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. పోలీసులపై ఉన్న పని ఒత్తిడిని తగ్గించి, వారిలో శారీరక దృఢత్వం, ఉత్సాహాన్ని పెంచేందుకు ఈ క్రీడలు ఒక మంచి వేదికగా నిలుస్తాయని అన్నారు. ఇలాంటి కార్యక్రమాల వల్ల అధికారుల మధ్య పరస్పర అవగాహన, స్నేహపూర్వక వాతావరణం పెరుగుతుందని, ఇది వారి విధి నిర్వహణలోనే కాకుండా వ్యక్తిగత జీవితంలో కూడా సానుకూల మార్పులకు దోహదపడుతుందని సీపీ పేర్కొన్నారు. క్రైమ్ వింగ్, సిటిసి సంయుక్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించినందుకు సీపీ అవినాష్ మహంతి హర్షం వ్యక్తం చేస్తూ, క్రీడల్లో ఉత్సాహంగా పాల్గొన్న పోలీస్ సిబ్బందిని అభినందించారు.

## వచ్చే సార్వత్రిక ఎన్నికలకు ముందే నియోజకవర్గాల పునర్విభజన!



ఇది కద నిజం: దేశంలో నియోజకవర్గాల పునర్విభజన పక్కాగా ఉంటుందని కేంద్ర హెూంమంత్రి అమిత్ షా ప్రకటించారు. అది కూడా వచ్చే సార్వత్రిక ఎన్నికలకు ముందుగానే నియోజకవర్గాల పునర్విభజన జరుగుతుందని క్లారిటీ ఇచ్చారు. ఇంకా స్పష్టంగా చెప్పాలంటే.. డీ లిమిటేషన్ తరువాతనే సార్వత్రిక ఎన్నికలు ఉంటాయన్న మాట. తనను కలిసిన పలు రాష్ట్రాలఎంపీలతో అమిత్ షా ఈ విషయం చెప్పారు. జనగణన నిర్దేశిత సమయానికే పూర్తవుతుందని అమిత్ షా అన్నారు. జనగణనకు కేబినెట్ ఇటీవల ఆమోదం తెలిపిన విషయం తెలిసిదే. ఈ జనగణన రెండు దశలలో పూర్తి కానుంది. ఇలా ఉండగా నియోజకవర్గాల పునర్విభజనపై ఇప్పటికే కసరత్తు ప్రారంభమైందని అధికార వర్గాలు చెబుతున్నాయి. డీలిమిటేషన్?లో ఎస్సీ ఎస్టీలకు రిజర్వేషన్లతోపాటు మహిళలకు 33 శాతం రిజర్వేషన్ల అమలు చేసే అవకాశాలు ఉన్నాయి. ఇక పోతే 2027 నాటికి జనాభా లెక్కల సేకరణ పూర్త వుతుందనీ, ఆ వెంటనే నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియ మొదలౌతుందనీ అమిత్ షా క్లారిటీ ఇచ్చారు.

## సాయి కృష్ణ కాలనీలో విద్యుత్ సమస్యను తీర్చండి ..... భూరాడ బాలకృష్ణ



ఇది కద నిజం: రామంతపూర్ భగయత్ సాయి కృష్ణ కాలనీలో నెలకొన్న తీవ్రమైన విద్యుత్ సమస్యలపై భూరాడ బాలకృష్ణ ఈరోజు టీఎస్ఎస్పీడీసీఎల్ ఏడీఈని కలిసి వినతి పత్రం అందజేశారు.

కాలనీలో గత కొంతకాలంగా తక్కువ వోల్టేజ్, తరచు విద్యుత్ అంతరాయాలు, సింగిల్ ఫేజ్ సరఫరా కారణంగా గృహెూపకరణాలు దెబ్బతినడం వంటి సమస్యలు తీవ్రంగా ఉన్నాయని ఆయన అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఈ సమస్యల పరిష్కారానికి వెంటనే కొత్త విద్యుత్ ట్రాన్స్ఫార్మర్, త్రీఫేస్ విద్యుత్ లైన్, అలాగే అవసరమైన విద్యుత్ స్తంభాలు సాంక్షన్ చేసి ఏర్పాటు చేయాలని బాలకృష్ణ ఏ డి ఇని కోరారు.

విద్యుత్ సరఫరా లోపాల వల్ల వృద్ధులు, విద్యార్థులు, ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, రానున్న వేసవి కాలంలో పరిస్థితి మరింత క్లిష్టంగా మారే అవకాశముందని ఆయన అధికారులకు చెప్పారు . ప్రజల భద్రత, సౌకర్యాల దృష్ట్యా అధికారులు త్వరితగతిన స్పందించి అవసరమైన చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.

## సంగారెడ్డి మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా

**●మంచినీటి సమస్య పరిష్కరించాలంటూ మున్సిపల్ కార్యాలయం ముందు ఆదిత్య నగర్ వాసుల ధర్నా**



ఇది కద నిజం, సంగారెడ్డి: సంగారెడ్డిలోని ఆదిత్య నగర్ కాలనీవాసులు మంగళవారం మంచినీటి సమస్య పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. పది రోజులుగా కాలనీలో సరైన విధంగా మంచినీళ్లు సరఫరా కావడం లేదని, దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు ఆందోళన వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా కాలనీ అధ్యక్షుడు సాయిలు మాట్లాడుతూ, సమస్యను అధికారుల దృష్టికి పలుమార్లు తీసుకెళ్లినా ఇప్పటివరకు ఎలాంటి స్పందన లేదని ఆరోపించారు. తాగునీటి కోసం ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందని తెలిపారు.

ధర్నా అనంతరం కాలనీవాసులు మున్సిపల్ కార్యాలయంలో అధికారులకు వినతిపత్రం సమర్పించి, తక్షణమే మంచినీటి సమస్యను పరిష్కరించాలని కోరారు. అధికారుల నిర్లక్ష్యం కొనసాగితే ఆందోళనలు మరింత తీవ్రతరం చేస్తామని వారు హెచ్చరించారు.

## మూడో విడత పంచాయతీ ఎన్నికలకు భారీ బందోబస్తు.. అధికారులతో అదనపు ఎస్పీ సమీక్ష



ఇది కద నిజం,సంగారెడ్డి : ఈ నెల 17వ తేదీన జరగనున్న మూడో విడత పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో జిల్లా పోలీసు కార్యాలయంలో అదనపు ఎస్పీ రఘునందన్ రావు సోమవారం అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎన్నికలు పూర్తిగా ప్రశాంత వాతావరణంలో జరిగేలా అన్ని చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు.

డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల నుంచి పోలింగ్ ప్రక్రియ, కౌంటింగ్ ముగిసే వరకు ప్రతి దశలో భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. ఎక్కడా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులకు సూచించారు.

ఎన్నికల నిర్వహణలో పోలీస్ శాఖ సమన్వయంతో పనిచేసి శాంతిభద్రతలను కాపాడాలని, ఈ మేరకు అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని అదనపు ఎస్పీ రఘునందన్ రావు అధికారులను ఆదేశించారు.

## సంగారెడ్డిలోని శ్రీ వైకుంఠపురంలో ధనుర్మాస వేడుకలు

**● శ్రీ వైకుంఠపురంలో ఘనంగా ధనుర్మాస వేడుకల ప్రారంభం**



ఇది కద నిజం, సంగారెడ్డి: సంగారెడ్డి పట్టణంలోని శ్రీ వైకుంఠపురంలో మంగళవారం ధనుర్మాస వేడుకలు భక్తిశ్రద్ధల మధ్య వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా అర్చకులు వరదాచార్యుల ఆధ్వర్యంలో గోదాదేవి అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు, అలంకరణలు నిర్వహించారు.

అనంతరం ఆలయ వీధుల్లో గోదాదేవి అమ్మవారి ఊరేగింపు ఘనంగా సాగింది. ఈ ఊరేగింపులో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని "జై శ్రీమన్నారాయణ" అంటూ నామస్మరణ చేస్తూ భక్తి పారవశ్యంలో మునిగిపోయారు.

ధనుర్మాస సందర్భంగా రోజువారీ ప్రత్యేక పూజలు, కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. ఈ వేడుకలు భక్తులకు ఆధ్యాత్మిక ఉత్సాహాన్ని నింపుతున్నాయని స్థానికులు పేర్కొన్నారు.

## చేవెళ్ల కాంగ్రెస్ ఇంచార్జ్ బీమ్ భరత్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన పులిమామిడి సర్పంచ్, ఉపసర్పంచ్



ఇది కద నిజం, నవాబుపేట్: నవాబు పేట్ మండలం పులిమామిడి గ్రామంలో నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ డి. నరసింహులు, ఉపసర్పంచ్ బి. నాగిరెడ్డి చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జ్ బీమ్ భరత్ ని వారి స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పులిమామిడి గ్రామ అభివృద్ధి, ప్రజా సమస్యలు, రానున్న రోజుల్లో చేపట్టాల్సిన కార్యక్రమాలపై చర్చించారు. గ్రామ అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ తరఫున పూర్తి సహకారం అందిస్తామని బీమ్ భరత్ హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎం. వెంకటయ్య (మండల ప్రెసిడెంట్), పి. లక్ష్మారెడ్డి, ఏ. బుచ్చిరెడ్డి, పి. గోపాల్ రెడ్డి, మేరాజ్, అమేర్, ఎస్. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేటు టీచర్స్ సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

**●ఇతర అసంఘటిత కార్మికుల సంక్షేమ బోర్డులు ఏర్పాటు చేయాలి ● సీఎం రేవంత్ తక్షణమే ఈ చర్యలు తీసుకోవాలి ● జై స్వరాజ్ పార్టీ అధినేత కాసాని శ్రీనివాసరావు గౌడ డిమాండ్**



ఇది కద నిజం: తెలంగాణ రాష్ట్రంలో వివిధ రంగాల్లో పని చేస్తున్న కార్మికులు, ఉద్యోగులు, చిరు వ్యాపారులు, ఆటో డ్రైవర్లు, హమాలీ వర్కర్స్, రైతు కూలీలు, ప్రైవేటు టీచర్స్, లెక్చరర్లు, డొమెస్టిక్, హౌస్ కీపింగ్, పెట్రోల్ బంక్ లలో పని చేస్తున్న వారికి ప్రత్యేక సంక్షేమ బోర్డులు ఏర్పాటు చేయాలని జై స్వరాజ్ పార్టీ, జై స్వరాజ్ ట్రేడ్ యూనియన్స్ కౌన్సిల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాయి. ఈ మేరకు జై స్వరాజ్ ట్రేడ్ యూనియన్స్ కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షుడు గోలుకొండ రత్నం, రాష్ట్ర నాయకులు ఇంజ గణేష్, మంతపురం శ్రీనివాస్, బెజ్జం సోమయ్య, హస్మక్ నెహ్రూ తదితరులతో కలిసి జై స్వరాజ్ పార్టీ జాతీయ అధ్యక్షుడు కాసాని శ్రీనివాసరావు గౌడ ఈ రోజు హైదరాబాదులోని లేబర్ కమిషనర్ కార్యాలయంలో వినతి పత్రం అధికారులకు అందజేశారు. ఆటో, మోటార్ వెహికల్ కార్మికుల సంక్షేమ బోర్డు, రైతు కూలీలు సంక్షేమ బోర్డు, డొమెస్టిక్, హౌస్ కీపింగ్ వర్కర్స్ సంక్షేమ బోర్డు, తోపుడు బండ్లు, చిరు వ్యాపారుల సంక్షేమ బోర్డు, ప్రైవేటు టీచర్స్, లెక్చరర్ల సంక్షేమ బోర్డు, హమాలీ వర్కర్స్ సంక్షేమ బోర్డు, పెట్రోల్ బంక్ కార్మికుల సంక్షేమ బోర్డులను తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పాటు చేయాలని జై స్వరాజ్ పార్టీ అధినేత కాసాని శ్రీనివాసరావు గౌడ పేర్కొన్నారు. ఈ వర్గాల కుటుంబాలు అనేక సమస్యల్ని ఎదుర్కొంటున్నారని కేఎస్ఆర్ గౌడ అన్నారు.

ప్రైవేటు టీచర్స్ సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

ప్రైవేటు పాఠశాలల్లో పని చేస్తున్న టీచర్స్ అర్థం వేతనంతో పని చేస్తున్నారని, వారి శ్రమను యాజమాన్యాలు దోచుకుంటున్నాయని, వారికి ఏమైనా జరిగితే వారి కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని, అలాగే ప్రైవేటు కళాశాలల్లో పని చేస్తున్న వారి పరిస్థితులు కూడా అదే విధంగా ఉన్నాయని కేఎస్ఆర్ గౌడ ఆవేదన వ్యక్తం చేశారు. వారి సంక్షేమం కోసం లేబర్ కమిషన్ ఆధ్వర్యంలో ఒక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. వీరితో పాటు భవన నిర్మాణ కార్మికులకు ఏర్పాటు చేసినట్లే ఆటో డ్రైవర్లు, హమాలీ వర్కర్స్, పెట్రోల్ బంక్ కార్మికులు, రైతు కూలీలు, డొమెస్టిక్ హౌస్ కీపింగ్ వర్కర్స్, చిరు వ్యాపారులకు కూడా సంక్షేమ బోర్డులు ఏర్పాటు చేసి అసంఘటిత కార్మిక రంగాన్ని ఆదుకోవాలని, వాటి సాధన కోసం దశల వారీగా పోరాటాలు నిర్వహించనున్నట్లు కాసాని శ్రీనివాసరావు గౌడ పేర్కొన్నారు.

## బహదూర్పుర వార్డు పేరును దూద్ బోలి డివిజన్‌గా మార్చాలని వినతి



ఇది కద నిజం, ఫలక్నామా:బహదూర్పుర నియోజకవర్గంలో నూతనంగా ప్రతిపాదించిన బహదూర్పుర వార్డు పేరును దూద్ బోలి డివిజన్గా మార్చాలని కోరుతూ కాంగ్రెస్ నాయకులు అధికారులకు వినతి పత్రం సమర్పించారు. ఈ మేరకు కాంగ్రెస్ నాయకులు అడ్వకేట్ జాకీర్ హుస్సేన్తో కలిసి ఫలక్నామా సర్కిల్ డిప్యూటీ కమిషనర్ అరుణ కుమారిని మర్యాదపూర్వకంగా కలసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, చారిత్రకంగా మరియు ప్రజాభిప్రాయానికి అనుగుణంగా దూద్ బోలి అనే పేరు కొనసాగించడం సముచితమని తెలిపారు. స్థానిక ప్రజల సౌలభ్యం, గుర్తింపును దృష్టిలో ఉంచుకుని డివిజన్ పేరును మార్చాలని వారు అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఇంచార్జ్ పులిపాటి రాజేష్ కుమార్ (బహదూర్పుర నియోజకవర్గం) పాల్గొని, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సానుకూల నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు

## అజాంజాయి మిల్ కార్మిక భవన నిర్మాణాన్ని వెంటనే చేపట్టాలి

**అఖిల పక్షాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం**



ఇది కదా నిజం : అజాంజాయి మిల్ కార్మికుల కోసం కార్మిక భవన నిర్మాణాన్ని వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం రోజు అఖిల పక్షాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంసీపీఐ(యూ) నగర కార్యదర్శి మాలోతు సాగర్ పాల్గొని మాట్లాడుతూ..కార్మికులకు ఉపయోగపడే కార్మిక భవన నిర్మాణాన్ని సంవత్సరాలుగా ఆలస్యం చేయడం అన్యాయమని విమర్శించారు. కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో పాలకులు నిర్లక్ష్యం వహిస్తే ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో ఎంసీపీఐ(యూ) జిల్లా సహాయ కార్యదర్శి నర్రా ప్రతాప్ మాట్లాడుతూ..కార్మికుల ఐక్య ఉద్యమంతోనే హక్కులు సాధ్యమవుతాయని అన్నారు. ఏఐసీటీయూ జిల్లా కార్యదర్శి ముక్కెర రామస్వామి మాట్లాడుతూ..కార్మిక సంక్షేమానికి సంబంధించిన భవన నిర్మాణానికి తక్షణమే నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా అధ్యక్షుడు సుంచు జగదీష్ మాట్లాడుతూ..కార్మికుల సమస్యలపై అన్ని పార్టీలూ కలిసి పోరాటం చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ కార్మిక సంఘాల నాయకులు,కార్యకర్తలు పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కార్మిక భవన నిర్మాణాన్ని వెంటనే ప్రారంభించకపోతే మరింత పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.

# సర్పంచ్ అభ్యర్థిపై కత్తితో దాడి



ఇది కద నిజం, వికారాబాద్: వికారాబాద్ జిల్లా దోమ మండలం రాకొండ గ్రామంలో సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న స్వతంత్ర అభ్యర్థి అర్జున్‌పై అర్ధరాత్రి గుర్తుతెలియని వ్యక్తులు కత్తితో దాడి చేసిన ఘటన కలకలం రేపింది. ముసుగులు ధరించిన వ్యక్తులు అర్జున్‌పై అకస్మాత్తుగా దాడి చేసి పరారైనట్లు సమాచారం.

ఈ ఘటనను గమనించిన స్థానికులు వెంటనే స్పందించి గాయపడిన అర్జున్‌ను హుటాహుటిన పరిగి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆయనకు వైద్యులు చికిత్స అందిస్తున్నారు. దాడి వెనుక కారణాలపై స్పష్టత లేకపోయినా, ఎన్నికల నేపథ్యంలోనే ఈ ఘటన చోటుచేసుకున్నట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. దాడికి పాల్పడ్డ వ్యక్తులను గుర్తించి త్వరలోనే అరెస్టు చేస్తామని పోలీసులు వెల్లడించారు.

# మక్తల్ మండలంలో షాకింగ్ ఘటన.. సర్పంచ్ ఎన్నికల్లో క్షుద్ర పూజలపై ఆరోపణలు



ఇది కదా నిజం, నారాయణపేట జిల్లా: నారాయణపేట జిల్లా మక్తల్ మండలం కాచ్‌వార్ గ్రామంలో సర్పంచ్ ఎన్నికల నేపథ్యంలో షాకింగ్ ఘటన చోటుచేసుకుంది. ఎన్నికల్లో గెలుపొందేందుకు కాంగ్రెస్ అభ్యర్థి, బీఆర్ఎస్ అభ్యర్థి వెంకటమ్మ ఇంటి ముందు క్షుద్ర పూజలు నిర్వహించినట్లు ఆరోపణలు వెల్లువెత్తాయి.

బీఆర్ఎస్ అభ్యర్థి వెంకటమ్మ ఆరోపణల ప్రకారం, తమ ఇంటి ముందు తెల్ల ఆవాలు చల్లి వింత రీతిలో పూజలు చేసినట్లు తెలిపారు. ఈ చర్యలతో తమకు, తమ కుటుంబ సభ్యులకు ఏదైనా అనర్థం జరిగితే దానికి కాంగ్రెస్ అభ్యర్థే పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని ఆమె స్పష్టం చేశారు.

ఈ ఘటన గ్రామంలో తీవ్ర ఉద్రిక్తతకు దారి తీసింది. ఎన్నికల వేళ ఇటువంటి చర్యలు ప్రజల్లో భయాందోళనలు కలిగిస్తున్నాయని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఘటనపై ఎన్నికల అధికారులు, పోలీసులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# రష్యా అధ్యక్షుడు పుతిన్ సంచలన ప్రకటన

## భారత్ కు క్యాన్సర్ వ్యాక్సిన్ ఉచితం




ఇది కద నిజం: ప్రపంచవ్యాప్తంగా ఎంతో మందిని భయపెడుతున్న మహమ్మారి క్యాన్సర్. ఈ వ్యాధి పేరు వింటేనే సామాన్యుడి గుండెల్లో రైళ్లు పరిగెడుతాయి. వైద్య రంగం ఎంత అభివృద్ధి చెందినా, క్యాన్సర్ కు కచ్చితమైన, శాశ్వతమైన పరిష్కారం లేదా వ్యాక్సిన్ ఇప్పటివరకు అందుబాటులో లేదు. అయితే, ఈ పరిస్థితులను మార్చేస్తూ రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఒక సంచలన ప్రకటన చేసినట్లు వార్తలు వస్తున్నాయి. ఇది గనుక నిజమైతే, వైద్య చరిత్రలోనే ఇది ఒక సువర్ణ అధ్యాయం అవుతుంది.బి

రష్యా శాస్త్రవేత్తలు క్యాన్సర్ వ్యాక్సిన్ తయారీలో తుది దశకు చేరుకున్నారని, త్వరలోనే ఇది అందుబాటులోకి వస్తుందని పుతిన్ ఇదివరకే ప్రకటించారు. అయితే, ఇప్పుడు అంతకంటే ఆసక్తికరమైన విషయం ఏమిటంటే, ఈ వ్యాక్సిన్ తయారీ పూర్తయిన వెంటనే, దాన్ని మొట్టమొదటిగా భారతదేశానికి అందిస్తామని పుతిన్ వాగ్దానం చేసినట్లు తెలుస్తోంది. కేవలం అందించడమే కాకుండా, భారతీయ ఆసుపత్రులకు ఈ వ్యాక్సిన్ ను ఉచితంగా (%ఖీీవవ శీట జశీర్%) సరఫరా చేస్తామని చెప్పడం నిజంగా ఒక అద్భుతమైన విషయం.

భారత్ మరియు రష్యా మధ్య ఎప్పటి నుంచో బలమైన స్నేహ సంబంధాలు ఉన్నాయి. కష్టకాలంలో భారత్ కు అండగా నిలవడంలో రష్యా ఎప్పుడూ ముందుంటుంది. రక్షణ రంగంలోనే కాకుండా, ఇప్పుడు వైద్య రంగంలో కూడా భారత్ కు ఇంతటి భారీ సాయాన్ని అందించడానికి రష్యా ముందుకు రావడం ఇరు దేశాల మధ్య ఉన్న గాఢమైన మైత్రికి నిదర్శనం. ప్రధాని మోదీ మరియు పుతిన్ మధ్య ఉన్న సాన్నిహిత్యం వల్లే ఇది సాధ్యమైందని విశ్లేషకులు భావిస్తున్నారు.

ప్రస్తుతం క్యాన్సర్ చికిత్స సామాన్యుడికి అందుబాటులో లేని విధంగా ఖరీదైనదిగా మారింది. కీమోథెరపీ, రేడియేషన్ వంటి చికిత్సల కోసం లక్షల రూపాయలు ఖర్చు చేయాల్సి వస్తోంది. ఆస్తులు అమ్ముకున్నా ప్రాణాలు దక్కుతాయన్న గ్యారెంటీ లేని పరిస్థితి. ఇలాంటి సమయంలో రష్యా నుండి వస్తున్న ఈ క్యాన్సర్ వ్యాక్సిన్ కోట్లాది మంది పేద, మధ్యతరగతి ప్రజలకు వరంలా మారుతుంది. ఇది అందుబాటులోకి వస్తే, క్యాన్సర్ అనేది జలుబు, జ్వరం లాంటి సాధారణ వ్యాధిలా మారిపోయే అవకాశం ఉంది.

ఈ వ్యాక్సిన్ ద్వారా లక్షలాది మంది ప్రాణాలు కాపాడబడతాయి. ఒకవేళ రష్యా నిజంగానే ఈ వ్యాక్సిన్ ను భారత్ కు ఉచితంగా అందిస్తే, భారతీయ ఆరోగ్య రంగం ముఖచిత్రమే మారిపోతుంది. భవిష్యత్తులో క్యాన్సర్ లేని సమాజాన్ని మనం చూడవచ్చు. ఈ వార్త సోషల్ మీడియాలో వైరల్ అవుతుండటంతో, భారతీయులు రష్యా అధ్యక్షుడు పుతిన్ కు కృతజ్ఞతలు తెలుపుతున్నారు. ఇది త్వరగా కార్యరూపం దాల్చాలని, ప్రతి ఒక్కరికీ ఆరోగ్యం అందాలని మనసారా కోరుకుందాం.

# కాంగ్రెస్ గూండాల అరాచకాలను ఉపేక్షించం

## దాడికి ప్రతిదాడి తప్పదు: కేటీఆర్

**పోలీసుల తీరుపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ తీవ్ర ఆగ్రహం**
**యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులకు పరామర్శ.. వైద్య ఖర్చులు పార్టీనే భరిస్తుందని భరోసా**

ఇది కద నిజం: ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని సోమార్‌పేట్ గ్రామంలో కాంగ్రెస్ నాయకుల దాడిలో తీవ్రంగా గాయపడి, సికింద్రాబాద్ యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బీఆర్ఎస్ నాయకులు బిట్ల బాలరాజు, ఆయన భార్య గంజి భారతిలను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పరామర్శించారు. ఎల్లారెడ్డి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్‌తో కలిసి ఆసుపత్రికి వెళ్లిన కేటీఆర్, బాధితుల ఆరోగ్య పరిస్థితిని డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం, పోలీసుల తీరుపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు.



**బాధితురాలి పరిస్థితి విషమం**

కాంగ్రెస్ గూండాల దాడిలో గాయపడ్డ గంజి భారతి గారి పరిస్థితి అత్యంత విషమంగా ఉందని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. "ఆమె పెల్విస్ ఎముకలు విరిగిపోయాయని, యూరినరీ బ్లాడర్ దెబ్బతిన్నదని డాక్టర్లు తెలిపారు. ఆమెకు మూడు శస్త్రచికిత్సలు చేయాల్సి ఉందని, కనీసం మూడు వారాల పాటు ఆసుపత్రిలోనే ఉండాల్సిన పరిస్థితి నెలకొంది" అని ఆయన పేర్కొన్నారు.

**పోలీసులకు స్ట్రాంగ్ వార్నింగ్**

రాష్ట్రంలో పోలీసులు వ్యవహరిస్తున్న తీరు అత్యంత దారుణంగా, అమానవీయంగా ఉందని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. "డీజీపీ నుండి కింది స్థాయి పోలీసు అధికారుల వరకు అందరికీ గుర్తుచేస్తున్నా... మీకు జీతాలు ఇస్తున్నది ప్రజల సొమ్ముతోనే తప్ప, రేవంత్ రెడ్డి ఇంట్లో సొమ్ముతోనో, కాంగ్రెస్ పార్టీ సొమ్ముతోనో కాదు. ప్రజల ప్రాణాలు పోతుంటే, రౌడీలు దాడులు చేస్తుంటే పోలీసులు చేష్టలుడిగి చూడటం పద్ధతి కాదు" అని హెచ్చరించారు.



**దాడికి ప్రతిదాడి తప్పదు**

పోలీసులు నిశ్చేష్టులుగా వ్యవహరిస్తూ, నిందితులపై చర్యలు తీసుకోకపోతే తాము కూడా తిరగబడాల్సి వస్తుందని కేటీఆర్ స్పష్టం చేశారు. "ఇక దాడికి ప్రతిదాడే సమాధానం అనుకుంటే, రాష్ట్రంలో శాంతిభద్రతల సమస్య తలెత్తుతుంది. అప్పుడు జరిగే పరిణామాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలి" అని హెచ్చరించారు.

**ప్రభుత్వానికి కేటీఆర్ డిమాండ్లు**


అటెంప్ట్ టు మర్డర్ కేసులు భారతి, బాలరాజులపై దాడి చేసిన వారితో పాటు, దాడికి ప్రేరేపించిన వారిపై కూడా వెంటనే 'అటెంప్ట్ టు మర్డర్' (హత్యాయత్నం) కేసులు నమోదు చేయాలి. ఆసుపత్రి పాలైన ఆ కుటుంబానికి ప్రభుత్వం తక్షణమే ఆర్థిక సహాయం అందించి, నష్టపరిహారం చెల్లించాలి.

**కాంగ్రెస్ అరాచకాలపై ధ్వజం**

గత రెండేళ్లుగా కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్ కార్యకర్తలపై దాడులకు తెగబడుతోందని కేటీఆర్ ఆరోపించారు. నల్గొండలో మల్లయ్య యాదవ్ హత్య, సూర్యాపేటలో బీసీ అభ్యర్థిని కిడ్నాప్ చేసి మూత్రం తాగించిన ఘటనలను ఈ సందర్భంగా ఆయన ప్రస్తావించారు. ఇవన్నీ ప్రజలు గమనిస్తున్నారని, తగిన సమయంలో బుద్ధి చెబుతారని అన్నారు. గాయపడిన భారతి కుటుంబానికి, ఇతర కార్యకర్తలకు అయ్యే పూర్తి వైద్య ఖర్చులను బీఆర్ఎస్ పార్టీనే భరిస్తుందని కేటీఆర్ హామీ ఇచ్చారు. కార్యకర్తలు అధైర్యపడవద్దని, అవసరమైతే డీజీపీ, ఎస్పీ కార్యాలయాల ముట్టడికైనా పిలుపునిస్తామని, న్యాయం జరిగే వరకు పోరాడుతామని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి తన భాషతో కార్యకర్తలను రెచ్చగొట్టడం మానుకోవాలని హితవు పలికారు.

# చంద్రబాబు అడిగినా రాజకీయాల్లోకి రాను : నారా బ్రాహ్మణి

- రాజకీయాల్లోకి వచ్చే ఆలోచన లేదన్న నారా బ్రాహ్మణి
- హెరిటేజ్ ఫుడ్స్ సంస్థే తన తొలి ప్రాధాన్యమని వెల్లడి
- లక్షల మందిపై ప్రభావం చూపే అవకాశం వదులుకోలేనన్న లోకేశ్ భార్య



ఇది కద నిజం: రాజకీయాల్లోకి వచ్చే ఆలోచన తనకు లేదని మంత్రి నారా లోకేశ్ భార్య, హెరిటేజ్ ఫుడ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నారా బ్రాహ్మణి స్పష్టం చేశారు. హెరిటేజ్ ఫుడ్స్ సంస్థకే తన తొలి ప్రాధాన్యమని, దాని ద్వారా సమాజంపై గొప్ప ప్రభావం చూపించే అవకాశం తనకు లభించిందని ఆమె పేర్కొన్నారు. బిజినెస్ టుడే సంస్థ ఈ నెల 12న ముంబైలో నిర్వహించిన 'మోస్ట్ పవర్‌ఫుల్ విమెన్ (MPW) 2025' కార్యక్రమంలో బ్రాహ్మణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా "ఒకవేళ చంద్రబాబు మిమ్మల్ని రాజకీయాల్లోకి రావాలని కోరితే ఏమంటారు?" అని నిర్వాహకులు ప్రశ్నించారు. దీనికి ఆమె స్పందిస్తూ.. "రాజకీయాలు నాకు ఆసక్తికరమైన రంగం కాదు" అని స్పష్టంగా సమాధానమిచ్చారు."పాడిరంగంలోని లక్షల మంది మహిళా రైతులు, కోట్ల మంది వినియోగదారులపై ప్రభావం చూపగలిగే అవకాశాన్ని ఎందుకు వదులుకోవాలి?" అని ఆమె ప్రశ్నించారు. తనకు వ్యక్తిగతంగా ఆరోగ్యం, పోషణ రంగాలపై చిన్నప్పటి నుంచే ఎంతో ఆసక్తి ఉందని, ప్రస్తుతం ఆ రంగంలోనే పనిచేయడం సంతృప్తినిస్తోందని బ్రాహ్మణి వివరించారు. ఈ వ్యాఖ్యలతో తన రాజకీయ ప్రవేశంపై వస్తున్న ఊహాగానాలకు ఆమె తెరదించారు.

# తల్లిదండ్రుల బాగోగులు విస్మరిస్తే.. కఠిన చర్యలు తప్పవు!: సీపీ సజ్జనార్




ఇది కదా నిజం :వృద్ధాప్యంలో అనారోగ్యంతో ఉన్న తల్లిదండ్రులను సొంత బిడ్డలే అనాథలుగా వదిలేయడం అనేకసార్లు తాను స్వయంగా చూశానని.. ఇది ఎంతమాత్రం ఆమోదయోగ్యం కాదని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ అన్నారు. తల్లిదండ్రుల బాగోగులు చూడటం బిడ్డల కనీస ధర్మమని చెప్పారు. ఈ విషయంలో ఎలాంటి సాకులు, సమర్థనలకు ఆస్కారం లేదని సీపీ స్పష్టం చేశారు. ఈ మేరకు ఓ వీడియోను విడుదల చేశారు. "ఒక్క విషయం గుర్తుంచుకోండి.. ఈ రోజు మీ తల్లిదండ్రుల పట్ల మీరు ప్రవర్తించే తీరే.. రేపు మీ పిల్లలకు పాఠం అవుతుంది. వృద్ధుల పట్ల నిర్లక్ష్యం వహించినా, హింసించినా ఉపేక్షించేది లేదు. కన్నవారిని రోడ్డుపై వదిలేసేవారి మీద చట్టపరంగా కఠిన చర్యలు తప్పవు. దిక్కుతోచని స్థితిలో, తమ గోడు ఎవరూ వినడంలేదని కుమిలిపోతున్న ప్రతి వృద్ధుడికి, ప్రతి తల్లికి పోలీసుశాఖ అండగా ఉంటుంది. బాధితులు నిర్భయంగా పోలీసులను నేరుగా సంప్రదించవచ్చు" అని సజ్జనార్ వివరించారు.

# ఐపీఎస్ అధికారి సంజయ్‌కు బెయిల్ మంజూరు




ఇది కద నిజం: ప్రభుత్వ నిధుల దుర్వినియోగం కేసులో ఐపీఎస్ అధికారి సంజయ్‌కు ఏసీబీ కోర్టు బెయిల్ మంజూరు చేసింది. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఆంధ్రప్రదేశ్ సీఐడీ చీఫ్‌గా సేవలందించిన సంజయ్‌పై నమోదైన కేసును కోర్టు విచారించి, బెయిల్ ఇవ్వాలని ఆదేశాలు జారీ చేసింది. ప్రభుత్వ నిధుల దుర్వినియోగానికి సంబంధించిన ఆరోపణలపై సంజయ్‌పై ఏసీబీ కేసు నమోదు చేసి విచారణ చేపట్టింది. ఈ నేపథ్యంలో కోర్టులో వాదనలు విన్న అనంతరం బెయిల్ మంజూరు చేస్తూ నిర్ణయం తీసుకుంది. కోర్టు విధించిన షరతులను పాటిస్తూ విచారణకు సహకరించాలని సంజయ్‌కు ఆదేశాలు ఇచ్చింది.ఈ తీర్పుతో కేసు వ్యవహారం మరో దశకు చేరుకున్నట్టు న్యాయ వర్గాలు పేర్కొన్నాయి.

# విశ్వవిద్యాలయంలో భద్రత లేదంటూ విద్యార్థినీల ఆందోళన



ఇది కద నిజం: విశ్వవిద్యాలయంలో తమకు సరైన భద్రత కల్పించడం లేదని ఆరోపిస్తూ విద్యార్థినీలు ఆందోళనకు దిగారు. సినిమా షూటింగ్‌ల కోసం విశ్వవిద్యాలయంలోని బ్రిటిష్ రెసిడెన్సీని అనుమతిస్తుండటంతో తమ భద్రత ప్రమాదంలో పడుతోందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

షూటింగ్‌ల సమయంలో నియమించిన ప్రైవేట్ సెక్యూరిటీ సిబ్బంది వేధింపులకు గురి చేస్తున్నారని విద్యార్థినీలు ఆరోపించారు. అంతేకాక ఇటీవల ఇద్దరు విద్యార్థినీలకు యాక్టింగ్‌లో అవకాశం ఇస్తామని చెప్పి క్యారావ్యాన్‌లో నిర్బంధించిన ఘటన తీవ్ర కలకలం రేపిందని తెలిపారు. ఇలాంటి సంఘటనలతో తాము భయాందోళనకు గురవుతున్నామని, వెంటనే చర్యలు తీసుకోవాలని విద్యార్థినీలు డిమాండ్ చేశారు.

ఈ నేపథ్యంలో విద్యార్థినీలు వీసీని కలిసి తమకు రక్షణ కల్పించాలని కోరారు. సమస్యను గంభీరంగా పరిగణించిన విశ్వవిద్యాలయ యాజమాన్యం స్పందించింది. సంబంధిత ఘటనకు బాధ్యుడిగా భావించిన వినోద్‌ను సస్పెండ్ చేస్తున్నట్టు ప్రిన్సిపాల్ ప్రకటించారు. అలాగే ఇకపై విశ్వవిద్యాలయంలో సినిమా షూటింగ్‌లకు సెలవు రోజుల్లో మాత్రమే అనుమతి ఇస్తామని, విద్యార్థుల భద్రతకు ప్రాధాన్యం ఇస్తామని హామీ ఇచ్చారు.

యాజమాన్యం ఇచ్చిన హామీలతో విద్యార్థినీలు తమ ఆందోళనను విరమించారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు.